క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు: నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం రూ.3.20లక్షల విలువైన చెక్కులు మంజూరు చేసింది. వీటిని నెల్లూరులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బాధితులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధులతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తోందని వివరించారు.

లైఫ్‌సర్టిఫికెట్లు అందజేయాలి

వింజమూరు: ప్రభుత్వ పెన్షనర్లు ఈ నెల 28లోగా తమ లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని వింజమూరు పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీ సుధాకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికీ లైఫ్ సర్టిఫికెట్లు అందజేయని వారు ట్రెజరీ లేదా మీసేవ లేదా పెన్షనర్స్ కార్యాలయంలో గానీ లైఫ్ సర్టిఫికెట్లు, ఆధార్ జెరాక్స్, సెల్, బ్యాంక్ ఖాతా నంబర్లు అందజేయాలని కోరారు.

సచివాలయంలో తనిఖీలు



సీతారామపురం: బసినేనిపల్లి సచివాలయాన్ని ఈఓపీఆర్డీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. నిత్యం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన నిర్వహించాలని సూచించారు.

సోమశిల ఎస్సైకు సన్మానం



సోమశిల: సోమశిల ప్రాజెక్ట్ ఎస్సై భోజ్యానాయక్‌ను మత్స్యకారులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మత్స్యకారుల సమస్యలను తెలుసుకుని శాంతిభద్రతలకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. మత్స్యకార నాయకులు చక్కరయ్య, వెంకటరమణ, సూరిబాబు, సుబ్బారావు, కోదండం, నరసింహులు, పెంచలయ్య, వల్లం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేత



సోమశిల: అనంతసాగరం మండలం పడమటి కంభంపాడుకు చెందిన వెంకటరత్నం కిడ్నీ వ్యాధితో తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు ద్వారా తెలుసుకున్న వలంటీర్ మాధవిజ్యోతి శనివారం తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేశారు. దీంతో వలంటీర్‌కు వెంకటరత్నం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పేర్నాటిని ఆశీర్వదించండి



సీతారామపురం: తూర్పురాయలసీమ పట్టభద్రుల స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించాలని ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పాల ప్రసాద్‌గౌడ్ కోరారు. మండలంలోని సచివాలయాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోని పట్టభద్రులను శనివారం కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు.

హెల్మెట్ విధిగా ధరించాలి

ఆత్మకూరు: ద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై ఎం శివశంకరరావు సూచించారు. మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డు, సోమశిలరోడ్, నెల్లూరుపాళెం సెంటర్లలో శనివారం సాయంత్రం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ ధరించని వారికి అవగాహన కల్పించారు. మరోసారి హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎంవీఐ తనిఖీలు



మర్రిపాడు: మండల కేంద్రమైన మర్రిపాడులో ముంబయి జాతీయ రహదారిపై ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన లైసెన్స్‌లు వాహనదారులకు జరిమానాలు విధించారు. అధిక టన్నేజీతో ప్రయాణిస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేశారు. కారు ప్రయాణికులు సీటు బెల్ట్, ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి రూరల్: రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా గడప గడపకు వాటిని చేరవేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్నగారిపాళెం పంచాయతీలో 88వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.7 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. అందుకే గడప గడపలో ప్రజలు జగనన్నను ఆదరిస్తున్నారన్నారు. గత నాలుగేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తూ పంటలు పుష్కలంగా పండుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్‌తో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్నను రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కావలి రూరల్: సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ఆర్‌ఎస్సార్ కల్యాణ మండపంలో 20 నుంచి 40 వార్డులకు సంబంధించిన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులకు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామస్వరాజ్యమే ధ్యేయంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు వలంటీర్లు అర్హులందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో అమలు ఘనత జగనన్నదే



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం: ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 98శాతానికిపైగా నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండో రోజైన శనివారం ఆయన నిర్వహించారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కుమార్తె అనన్యారెడ్డితో కలిసి వచ్చిన ఎమ్మెల్యేకు ఎంపీటీసీ ముడి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అరుంధతీయవాడలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా నియోజకవర్గంలోని 36 వేల కుటుంబాలను కలుసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చడంతో పాటు గడప గడపకు సంక్షేమ పథకాలు చేర్చడంతో ప్రజలు ఎంతో సంతోషంగా జగనన్న ఆదరిస్తున్నారన్నారు.

పార్టీ మారే వారితో నష్టం లేదు

జిల్లాలో కొందరు పార్టీ మారుతామంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని, వారు పార్టీ మారినా వైఎస్సార్‌సీపీకి వచ్చే నష్టమేమీ లేదని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్ వెంటనే చర్యలు తీసుకుని ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జులను నియమించడం జరిగిందన్నారు. ఎంతో మంది వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తహసీల్దార్ ప్రసన్నలక్ష్మి, ఎంపీడీఓ గోపి, సీఐ రవినాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి, మాజీ జెడ్పీటీసీ దేవసహాయం, మెట్టుకూరు వాసుదేవరెడ్డి, సర్పంచ్‌లు ఆనం ప్రసాద్‌రెడ్డి, మానికల చందు, సురేష్, ఫణికుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పగడాల రఘురామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



ఆత్మకూరురూరల్: పెరటి కోళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కేతా



ఏఎస్‌పేటలో..



చేజర్లలో...



సోమశిల: అనంతసాగరంలో..

అనుమసముద్రంపేట: పాడువు మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని వైకేపీ అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గిరిరాజా పథకం కింద పాడువు మహిళలకు పెరటి కోళ్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడువు మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో దాదాపు 100 యూనిట్లకుపైగా కోడిపిల్లలను పంపిణీ చేసినట్లు వివరించారు. ఏపీఎం సతీష్ పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పంపిణీ

ఆత్మకూరురూరల్: వైకేపీ, డీఆర్డీఏ ఆధ్వర్యంలో మండలంలోని పాడువు మహిళలకు వంద యూనిట్ల పెరటి కోళ్లను శనివారం పంపిణీ చేశారు. చెర్లోయడవల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని పాడువు మహిళలకు పెరటికోళ్లు అందజేశారు. డీఆర్డీఏ ఏపీఓ (డెయిరీ) భానుప్రసాద్, ఏపీఎం వెంకాయమ్మ, పశువైద్యాధికారులు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

చేజర్ల: స్థానిక వైకేపీ కార్యాలయంలో పాడువు మహిళలకు 100 యూనిట్ల పెరటికోళ్లను శనివారం పంపిణీ చేశారు. వైకేపీ ఏపీఎం సుజన ఆధ్వర్యంలో ఎంపీపీ బాలిరెడ్డి రమాదేవి చేతుల మీదుగా పాడువు మహిళలకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బీ వీరరాఘవరెడ్డి, మడపల్లి సచివాలయ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఐబీఏపీఎం చిన్నయ్య, సీసీలు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరం వైకేపీ కార్యాలయంలో ఏపీఎం వెంకటరమణరావు ఆధ్వర్యంలో పాడువు మహిళలకు శనివారం పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, సర్పంచ్ బొర్రా శోభ చేతుల మీదుగా వంద యూనిట్ల పెరటికోళ్లను అందజేశారు. వైకేపీ సీసీలు లత, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు



ఆత్మకూరు: ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సాధు కరుణకుమారి ఆధ్వర్యంలో శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆత్మకూరు, ఉదయగిరి పొదలకూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 45 మంది హాజరయ్యారని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. జిల్లా లెప్రసీ అధికారి వెంకటప్రసాద్, మహిమలూరు పీహెచ్‌సీ వైద్యుడు రాకేష్, సీడీపీఓలు విజయలక్ష్మి, లావణ్య, పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నారాయణమ్మ, రత్నమ్మ, జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


కేన్సర్‌పై అవగాహన



వింజమూరు: కేన్సర్‌పై అప్రమత్తంగా ఉండి, ముందుస్తుగా గుర్తించి చికిత్స చేయించుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చని విశ్రాంత డీఎంహెచ్‌ఓ మాశిలామణి పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినాన్ని పురస్కరించుకుని వింజమూరులోని ఆస్పత్రిలో రోగులకు కేన్సర్‌పై శనివారం ఆయన అవగాహన కల్పించారు. వైద్యులు జయరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీనివాస పాఠశాల విద్యార్థులు కేన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం షరీఫ్, కరస్పాండెంట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్ నమోదుతో బహుళ ప్రయోజనాలు



ఈ-క్రాప్ నమోదుపై అధికారులకు సూచనలిస్తున్న జేడీఏ సుధాకర్‌రాజు

ఆత్మకూరురూరల్: రైతులు ఈక్రాప్ నమోదు చేసుకుంటే బహుళ ప్రయోజనాలు లభిస్తాయని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు తెలిపారు. ఆత్మకూరు, నాగులపాడు గ్రామాల్లో సాగు చేసిన పంటలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్‌బీకేల్లోని వీఏఏలను సంప్రదించి పంటలను ఈక్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈక్రాప్‌తో పంట ఉత్పత్తుల విక్రయ సమయంలో ప్రభుత్వపరమైన ప్రయోజనాలను పొందవచ్చునని తెలిపారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏడీఏ నర్సోజీరావు, మండల ఏఓ కిషోర్‌బాబు, ఏఈఓ కోసేపల్లి కృష్ణవేణి ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

మర్రిపాడు: వ్యవసాయాధికారుల సూచనలను అనుసరించి రైతులు సస్యరక్షణ చర్యలను పాటించాలని కృషి విజ్ఞానకేంద్రం సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త విజయ్ కుమార్‌నాయక్ సూచించారు. మండలంలోని పల్లవోలు రైతు భరోసా కేంద్రం పరిధిలో సాగుచేసిన మిరప, బొప్పాయి, పత్తి పంటలను శనివారం ఆయన పరిశీలించారు. తిక్కవరంలో మిర్చిపంటలో తామర పురుగు ఉధృతంగా ఉండడం గమనించి సస్యరక్షణ చర్యలను సూచించారు. పత్తి పంటలో శత్రు పురుగుల నివారణకు నీలంరంగు, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 12 నుంచి 15 వరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బొప్పాయితోటల్లో వైరస్ సోకిన మొక్కలను గమనించి వెంటనే పీకేసి కాల్చివేయాలని సూచించారు. ఆయన వెంట వీఏఏ సురేష్ ఉన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు చిత్తు



వాలీబాల్ ఆడుతున్న ఎస్సై ఖాజావలి

కొండాపురం: మాదక ద్రవ్యాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని ఎస్సై ఎస్‌కే ఖాజావలి సూచించారు. మండలంలోని గొట్టిగుండాల జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌తో చదువుతో పాటు ఉజ్వల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లతో నగదు నష్టపోతారని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, గుట్కాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు.

సీఎం వైఎస్ జగన్ వెంటే మేకపాటి కుటుంబం

కలిగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించినప్పటి నుంచి మేకపాటి కుటుంబం వెంట ఉండి బాసటగా నిలిచిందని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా నాగసముద్రం సచివాలయం పరిధిలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకొచ్చారన్నారు. చీమలవారిపాళెం ఎస్సీ కాలనీవాసులు ఉత్తరకాలువపై బ్రిడ్జి నిర్మించాలని కోరగా, సచివాలయ నిధులు రూ.3 లక్షలతో నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సిమెంట్ రోడ్లు నిర్మించాలని మహిళలు కోరగా, అందుకు ప్రస్తుతం తమ వద్ద నగదు లేదని, త్వరలో సీఎం జగన్ ప్రతి ఎమ్మెల్యేకు రూ.2 కోట్లు కేటాయిస్తున్నారని ఆ నిధులతో వేయిస్తామని చెప్పారన్నారు. అయితే ఎమ్మెల్యే మాటలను కొందరు వక్రీకరించి అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదన్నారు. వైఎస్సార్ కుటుంబానికి మేకపాటి కుటుంబం వీరవిధేయులన్నారు. రాజకీయ పదవులకు సైతం రాజీనామాలు చేసి జగన్ వెంట నడిచిన చరిత్ర వారిదన్నారు. మేకపాటి కుటుంబ సభ్యులు జీవితాంతం సీఎం జగన్ వెంటే నడుస్తారని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.

జెడ్పీటీసీకి మాతృవియోగం

జలదంకి: మండల జెడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల తల్లి, దివంగత నేత మేదరమెట్ల వెంకటకృష్ణారెడ్డి సతీమణి సురెలక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం వేకువన మృతి చెందారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, మేదరమెట్ల అభిమానులు కావలిలోని జెడ్పీటీసీ నివాసానికి వెళ్లి లక్ష్మమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నేడు వైద్యశిబిరం

ఆత్మకూరు: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని షిర్డీ సాయిరాం కళాశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జేవీవీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు షుగర్, బీపీ, తదితర వైద్యపరీక్షలు నిర్వహించి తక్కువ ధరకే మందులు అందజేయనున్నట్లు చెప్పారు. రోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- మురగళ్లలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆత్మకూరుకు చెందిన శ్రీవెంకటేశ్వర ప్రజావైద్యశాల నిర్వాహకులు శనివారం తెలిపారు. చెన్నై గ్లోబల్ ఆస్పత్రికి చెందిన 20 మంది వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని వివరించారు. మురగళ్ల పరిసర గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రోమోర్‌లో సేవలకు అంతరాయం



ఆత్మకూరురూరల్: పట్టణంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రంలో సర్వర్ పనిచేయక శనివారం ఎరువుల పంపిణీ నిలిచిపోయింది. దీంతో రైతులు కేంద్రం వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తుండగా, సబ్సిడీ ధరలకు అందించే గ్రోమోర్ రైతు సేవా కేంద్రంలో సర్వర్ సమస్య కారణంగా తరచూ ఎరువుల పంపిణీ నిలిచిపోతుండడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. ఈ విషయమై ఏఓ కిషోర్‌బాబును వివరణ కోరగా, రెండ్రోజులుగా సర్వర్ సమస్య తలెత్తుతున్న మాట వాస్తవమేనని, అంతరాయం లేకుండా రైతులకు ఎరువులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం



ఇందిరమ్మ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి : రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమని, అందుకు తామంతా నిరంతరం నిత్యశ్రామికుల వలే పనిచేస్తున్నామని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో శనివారం ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. 2004లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పట్టణ సమీపంలో దాదాపు 200 ఎకరాలు కేటాయించి ఆరు వేల మంది పేదలకు నివేశన స్థలాలను కేటాయించారని తెలిపారు. వైఎస్సార్ మరణానంతరం ఏ ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడంతో సమస్యల వలయంగా మారిందన్నారు. గతంలో తాను కాలనీలో పర్యటించిన సమయంలో రోడ్డు కంపచెట్లతో నిండి కనీసం నడిచేందుకు కూడా వీల్లేని పరిస్థితి ఉండగా, కంపచెట్లను తొలగించి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయించామన్నారు. కాలనీ విషయాన్ని సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు నివేదికలు తయారు చేసి పంపడం జరిగిందన్నారు. ఈ నెల 20న సీఎం వైఎస్ జగన్ కావలికి వస్తున్నారని, కాలనీలోని సమస్యలను విన్నవించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

సింహాన్ని వదలి తోడేలును నమ్మడం బాధాకరం

కావలి రూరల్: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సింహం వంటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని వదలి తోడేలు వంటి చంద్రబాబును నమ్మడం బాధాకరమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి ఆయన పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్ మనస్సు తెలిసి కూడా శ్రీధర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించడం బాధాకరమన్నారు. నిత్యం రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్న జగనన్న ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ వంటి దురాలోచనలు ఉండవన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితం కాగా, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్ అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గంలోని అన్నీ రోడ్లను పూర్తి చేస్తున్నారన్నారు. కళుగోళమ్మ గుడి వద్ద ఉన్న బ్రిడ్జిని త్వరలో పూర్తి చేయనున్నామని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు నిర్మాణంతో నిరుద్యోగుల జీవనోపాధి కల్పనకు పాటుపడుతున్నామన్నారు. కావలి చెరువుకు సంగం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నుంచి బైపాస్ కెనాల్ పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామ సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, ఆర్‌బీకే సెంటర్ల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలను ప్రజలు చేరువ చేసిన సింహం వంటి మంచి మనిషిని వదలి తోడేలు నీడకు వెళ్తున్న కోటంరెడ్డి ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా వలంటీర్ వ్యవస్థ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా మారిందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో శనివారం గృహసారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. గృహసారథులకు విధులు,బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా సమయంలో వలంటీర్ల అందించిన సేవలు అమోఘమన్నారు. అందుకే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందన్నారు. పక్క రాష్ట్రాలు సైతం ఆంధ్రప్రదేశ్ దారిలో నడుస్తున్నాయన్నారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు నిరుద్యోగ సమస్యను తీర్చకపోగా, సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటే ప్రజలు, ఉద్యోగులను పక్కదారి పట్టించేలా విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వలంటీర్ల కోసం త్వరలో సీఎం వైఎస్ జగన్ తన సొంత నిధులు వెచ్చించి బీమా పథకాన్ని అమలు చేయనున్నారని తెలిపారు. వలంటీర్లు, గృహసారథులు సమన్వయంతో గడపగడపకు ప్రభుత్వ పథకాలను చేర్చి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కోఆర్డినేటర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సంధాని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

యువత చేతిలోనే దేశ భవిష్యత్



9వమైలులో యువకులు, వృద్ధులతో మాట్లాడుతున్న మూల వెంకటరమణారెడ్డి

జలదంకి: యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జలదంకి, 9వమైలు, బ్రాహ్మణక్రాక, చామదల, ఆదిరెడ్డిపాలెం, వేణుగోపాలపురం గ్రామాల్లోని ఎస్సీ, బీసీ కాలనీల్లో పర్యటించారు. ఎస్సీ, బీసీల జీవన విధానాలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల చదువులు, పేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తు వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారన్నారు. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని యువత చదువుకుని కుటుంబంతో పాటు రాష్ట్రానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాల్లో తాను పర్యటించి ప్రజల సమస్యలు, విద్యార్థుల చదువులు, యువత భవిష్యత్ విధానాలను తెలుసుకుంటున్నానని తెలిపారు. తన వంతుగా విద్యార్థులు, ప్రజలకు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గండు రఘురామిరెడ్డి, కాటా మాల్యాద్రిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలమేళాను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మత్స్యకార నేతలు

కావలి రూరల్ : పట్టణంలోని పీఎస్సార్ ట్రస్ట్ ఆవరణంలో మత్స్యకార గ్రామాల విద్యార్థులతో ఆదివారం నిర్వహించనున్న బాలమేళాను విజయవంతం చేయాలని మత్స్యకార సంక్షేమ సమితి విద్యా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రీన్‌ఇండియా, సేవాభారతి, శ్రీరామ్ వైద్యశాలల సహకారంతో మత్స్యకార సంక్షేమ సమితి జిల్లాలోని మత్స్యకార గ్రామాల్లో గత రెండేళ్లుగా బాలసంస్కార కేంద్రాలను నిర్వహిస్తోందని తెలిపారు. అందులోని విద్యార్థులకు ఏటా బాల మేళాను విడివిడిగా నిర్వహిస్తుండగా, ఈ ఏడాది రెండు జిల్లాల మత్స్యకార బాలలతో కావలిలో నిర్వహిస్తున్నామని వివరించారు. కాటంగారి లక్ష్మీనారాయణ, ప్రళయకావేరి రమేష్ పాల్గొన్నారు.